




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 18 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 27 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం..



• 2లో

## కనుల పండగల సీతారాముల

# కల్యాణ వేడుక

- సీతారాముల పరిణయ వేడుకను కనులారా తిలకించిన భక్త జనం
- ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించిన సి.ఎస్.శాంతకుమారి దంపతులు
- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ , కొండ సురేఖ



*జయ జయ కేతనాల నడుమ వేదమంత్రోత్సవాలతో వైష్ణవ సంప్రదాయ పద్ధతులలో దశరథ మహారాజ కుమారుడైన శ్రీరామచంద్రమూర్తికి జనక మహారాజ కుమార్తె అయిన సుగుణ శీలి సీతమ్మకు మిధుల పూరిలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన వైదిక అర్చకులు నిర్వహించారు*

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 17/ అక్షరం న్యూస్ :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచల దివ్య క్షేత్రమున శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆవరణలోని మిధుల స్టేడియంలో అభిజిత్ లగ్నములో వేలాదిగా తరలివచ్చిన భక్తజనుల సమక్షంలో వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆగమశాస్త్రం ప్రకారం శ్రీరాముడి జన్మదినం రోజునే సీతారాముల కళ్యాణ మహోత్సవం జరగటం ఆనవాయితీ కాగా భద్రాచల దివ్య క్షేత్రంలో జరిగేటటువంటి సీతారాముల కల్యాణాన్ని అనుసరించే దేశంలోని అన్ని రామాలయాలలో కళ్యాణ ఉత్సవాలను జరపటం ఆనవాయితీ. అంతటి ప్రాముఖ్యత గల భద్రాచల సీతారాముల కళ్యాణ మహోత్సవం

మిగతా 2లో..

# నేటి నుంచి నామినేషన్లు

- నామినేషన్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేసిన ఏర్పాట్లు
- భారీ బందోబస్తు.. అభ్యర్థి సహా ఐదుగురికే లోనికి అమనుమతి
- అభ్యర్థులు అఫిడవిట్‌లో ఆస్తులు, అప్పులు, కేసుల వివరాలు తప్పక వెల్లడించాలి



**హైదరాబాద్, ఏప్రిల్ 17(అక్షరం న్యూస్)** లోక్‌సభ ఎన్నికలకు అసలైన ఘట్టం మొదలైంది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ కానుంది. ఇప్పటికే ప్రచారంలో ముందున్న పార్టీలు, అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు నిర్ణీత తేదీల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఆర్వో నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుంది. ప్రభుత్వ సెలవు దినాల్లో నామినేషన్లు తీసుకోరు. అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో ఐదుగురిని మాత్రమే లోపలికి అనుమతించనున్నారు. అభ్యర్థులు 25ఏళ్లు నిండిన వారై, ఓటు హక్కు కలిగి ఉండాలి. అయితే అతడు/ఆమె పోటీచేసే నియోజకవర్గంలోని ఐదుగురు ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది. అభ్యర్థులు గానీ, వారి ప్రతిపాదకులు గానీ నామినేషన్ దాఖలు చేయొచ్చు. నామినేషన్‌తో పాటు అభ్యర్థుల ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు, విద్యార్హతలకు సంబంధించిన అఫిడవిట్లు సమర్పించాలి. ప్రతీ అభ్యర్థి నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేస్తారు. నామినేషన్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అయితే అన్నింటికీ కలిపి డిపాజిట్ డబ్బు ఒకసారి చెల్లిస్తే సరిపోతుంది.

మిగతా 2లో..

# భారతదేశ జనాభా 144కోట్లు..!

## యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక..!

భారత దేశ జనాభా 144 కోట్లకు చేరిందని అంచనా. ఇందులో 24శాతం మంది 0–14 సంవత్సరాల వయుసున్న ఉన్నారు. ఈ విషయాన్ని యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక పేర్కొంది. అయితే, 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 121 కోట్లు. అయితే, ప్రసవ సమయంలో శిశు మరణాలు తగ్గుముఖం పట్టాయని నివేదిక వెల్లడించింది. భారతదేశ జనాభాలో 24 శాతం మంది 0–14 సంవత్సరాల మధ్య వయస్కులు కాగా.. 17శాతం మంది 10–19 సంవత్సరాల మధ్య వయస్కులున్నారు. జనాభాలో 68 శాతం మంది 10–24 ఏళ్ల మధ్య వయస్కులు కాగా, 7 శాతం మంది 65 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు.

మిగతా 2లో..



# నా ఫోన్‌ని ట్యాప్ చేశారు

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై

కేసీఆర్ సర్కారు పనే

మాజీ గవర్నర్ తమిళిసై ఆరోపణ



• 2లో

# అది జరక్కపోతే బీజేపీకి 180 సీట్లకు మించి రావు: ప్రియాంక

షహరాన్‌పూర్: లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాం పరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛ గా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు.

మిగతా 2లో..





## శ్రీ సీతారాముల వారి కళ్యాణం సాక్షిగా

# హిజ్రాల వివాహం....!



మిగతా 2లో..

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):** హరిహర క్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ట్రాన్స్‌జెండర్స్ (హిజ్రాలు) వివాహం చేసుకోవడం ఆచారం.



## కాగజ్‌నగర్ మండలంలో

# పెద్దపులి కలకలం..



• 2లో

# మండుతున్న ఎండలు..

## ఈ జిల్లాల్లో మూడు రోజుల దాకా ఎల్లో అలర్ట్

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను దాటేశాయి. పలు మండలాల్లో తీవ్ర వడగాలులు కూడా వీస్తున్నాయి. ఇదిలా ఉంటే రాగల మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరో 2 నుంచి 3 డిగ్రీలు

మిగతా 2లో..



## కనుల పండగల సీతారాముల

# కల్యాణ వేడుక

బుధవారం నాడు ఏకూజామునే మేల్కొలుపు సేవనంతరం స్వామివారిని పంచామృతాలతో అభిషేకించి దైవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 గంటల సమయంలో ఊరేగింపుగా ఉత్సవ మూర్తులను విధుల స్టేడియానికి తీసుకువచ్చి కళ్యాణక్రతువును ప్రారంభించారు. కచ్చితంగా 12 గంటలకు అభిజిత్తు లగ్నంలో సీతమ్మ తలపై శ్రీరామచంద్రుడు జిలకర బెల్లం పెట్టి వివాహ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వం తరఫున ముఖ్య కార్యదర్శి శాంత కుమారి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వామివారి కల్యాణానికి హాజరయ్యారు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు దేవాదాయ కమిషనర్ హనుమంతరావు ఇతర ఉన్నత అధికారులు కళ్యాణ వేడుకలలో పాల్గొనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటిడిఏ పిఓ ప్రతి జై ఆర్డీవో దామోదర్ రావు దేవస్థానం ఈవో రమాదేవి నేతృత్వంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థల వారు అన్నదానం అల్పాహార దానం తో పాటు మజ్జిగ మంచినీరు పానకం లను అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కళ్యాణి వచ్చిన యాత్రికులకు ముత్యాల తలంబ్రాలతో పాటు స్వామివారి ప్రసాదాన్ని అందించేందుకు పట్టణంలో వివిధ కోడలే వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా తలంబ్రాలు లడ్డు ప్రసాదాన్ని అందించారు.

# నేటి నుంచి నామినేషన్లు

నామినేషన్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమయంలో 100 మీటర్ల పరిధిలో మూడు వాహనాలనే అనుమతిస్తారు. నామినేషన్ల దాఖలు నుంచి అభ్యర్థుల ఖర్చు లెక్కించనున్నారు. పత్రికల్లో ప్రకటనలు, పెయిడ్ న్యూస్, ఇతర ఖర్చులు అభ్యర్థి ఖర్చు కింద వేస్తారు. వీడియో సర్వెయలెన్స్ టీంలు చిత్రీకరించిన వీడియోలను వీవింగ్ టీంలు పరిశీలించి అకౌంటింగ్ టీంకు పంపుతారు. ఐటీ, జీఎస్టీ, బ్యాంకింగ్, ఎంసీఎంసీ, ఎక్సైజ్ తదితర జాబితాలను పరిశీలిస్తారు. వ్యయాలను నమోదు చేసి ఎన్నికల పరిశీలనకు వచ్చే వ్యయ పరిశీలకులకు ఎప్పటికప్పుడు నివేదిక అందజేస్తారు. ఇప్పటికే ఓటరు జాబితా సవరణ, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. నామినేషన్ కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. ఎండలు దంచి కొడుతుండటంతో నామినేషన్ కేంద్రం వద్ద ఆచ్ఛాదనగా ఉండేలా టెంట్లు వేశారు. ప్రతీ లోక్‌సభ అభ్యర్థి గరిష్ఠంగా రూ.95లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు రూ.10వేల వరకు మాత్రమే నగదు రూపంలో ఖర్చు చేయవచ్చు. అంతకన్నా ఎక్కువ ఖర్చు పెడితే చెక్‌రూపంలో లేదా ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రధాన ద్వారం నుంచే భద్రత కట్టుదిట్టం చేస్తున్నారు. బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారి(కలెక్టర్) చాంబర్ నుంచి 100 నుంచి 300మీటర్ల వరకు పోలీసు బలగాల పహారాతో మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. సందర్శకులకు మధ్యాహ్నం 3 తర్వాతే అనుమతి ఉంటుంది. నామినేషన్ల స్వీకరణలో ఘర్షణలు, అల్లర్లకు తావులేకుండా బందోబస్తు ఏర్పాటు చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అభ్యర్థుల ర్యాలీలను రెండు వందల మీటర్ల లోపు నిలిపివేయనున్నారు. మూడు వాహనాలను వంద మీటర్ల వరకు, అక్కడి నుంచి అభ్యర్థితో పాటు మరో నలుగురిని లోనికి అనుమతిస్తారు. ప్రతీ అంశాన్నీ వీడియో చిత్రీకరణ చేస్తారు. కలెక్టరేట్ రెండో బ్లాక్ న్నుఇ ఉద్యోగులను విధులకు అనుమతిస్తారు.

## అది జరక్కపోతే బీజేపీకి 180 సీట్లకు మించి రావు: ప్రియాంక

"వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు? వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ధంకా బజాయిస్తున్నారు? ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే వాళ్లకు (బీజేపీ) 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయి" అని ప్రియాంక గాంధీ అన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు...

ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, ఈరోజు రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. "ఆయన (ప్రధాని) నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారు" అని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు. షహరాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఏప్రిల్ 19న ఎన్నిక జరుగనుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఇమ్రాన్ మసూద్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాఘవ్ లఖన్‌పూర్ తిరిగి ఆ పార్టీ టిక్కెట్‌పై బరిలో ఉన్నారు.

## శ్రీ సీతారాముల వారి కళ్యాణం సాక్షిగా

# హిజ్రాల వివాహం....!







శ్రీరామనవమి రోజున వేములవాడకు జోగినీలు, శివపార్వతులు, భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.
ప్రతి సంవత్సరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో శ్రీసీతరాముల కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న హిజ్రాలు, జోగినిలు, శివ పార్వతులు ఎక్కడ ఉన్నాకళ్యాణానికి ఒక్కరోజు ముందుగానే వేములవాడ రాజన్న సన్నిధికి చేరుకున్నారు. రాజన్న సన్నిధిలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం సాక్షిగా హిజ్రాలు కూడా వివాహం చేసుకున్నారు.
రాముని కళ్యాణం కోసం తలంబ్రాల ముత్యాలను, పట్టు వస్త్రాలను జోగినిలు ఆనవాయితీగా తీసుకు వస్తుంటామని హైదరాబాద్ కు చెందిన జోగిని పావని లోకల్18 కి తెలిపారు. ప్రతి సంవత్సరం రాజన్న సన్నిధిలో జరిగే సీతారాముల కళ్యాణానికి వస్తుంటామని చెబుతున్నారు. ఓవైపు శ్రీసీతారాముల కళ్యాణం జరుగుతుంటే మరోకవైపు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ..రాముడి కళ్యాణంలో శివుడిని వివాహం చేసుకున్నట్టు భావిస్తామని తెలిపారు.
ప్రతి యేటా జరిగే శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా చాలా మంది భక్తులు శివుడిని వివాహమాడుతూ.. శివపార్వతులుగా మారిపోతున్న విషయం మనందరికీ తెలిసిందే. బుధవారం ఉదయం 11:59 నిలకు శ్రీసీతరామచంద్రస్వామి వార్లదివ్యకళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు అప్పాల బీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.
సీతారాముల కళ్యాణం సమయంలో ఆ పరమశివుడ్ని నాధునిగా భావించి ఒకరికి ఒకరం మంగళ సూత్రాలు కట్టుకొని తలంబ్రాలు పోసుకుంటామని హిజ్రాలు ట్రాంజెండర్స్ జోగినీలు చెబుతున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుళ్లను కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే సీతారాముల కల్యాణానికి తాము విధిగా వసుంటామని, ఇక్కడే స్వామి వారి కళ్యాణం జరిగే సమయంలో తాము కూడా కళ్యాణాన్ని చేసుకుంటామని వారు చెబుతున్నారు.శ్రీరామనవమి రోజున కళ్యాణం చేసుకుంటే ఆదర్శ దంపతులు అవుతారు. కళ్యాణం వీక్షించేందుకు ప్రత్యేకంగా ఏల్ఈడీ స్క్రీన్స్ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. దేశంలో భద్రాద్రితో పాటు ఇతర ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణం జరుగుతున్నప్పటికి జోగినిలు, హిజ్రాలు మాత్రం వేములవాడ రాజన్న సన్నిధిలోకి వచ్చి%ౌ% హరిహర క్షేత్రంలో జరిగే సీతారాముల కల్యాణానికి వస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారనే చెప్పాలి. సీతారాముల కళ్యాణం తరువాత కూడా 4,5 రోజుల పాటు బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాల నైవేద్యాలు మొక్కులు సమర్పిస్తూ.. వేములవాడలో సందడి చేస్తారు.











## భారతదేశ జనాభా 144కోట్లు..!

పురుషుల ఆయురార్ధం 71 సంవత్సరాలు కాగా.. మహిళల ఆయుర్దాయం 74 సంవత్సరాలు. 2006 నుంచి 2023 మధ్య భారత్‌లో బాల్య వివాహాల శాతం 23శాతంగా ఉందని పేర్కొంది. ఇక దేశంలో డెలివరీ సమయంలో మరణాలు తగ్గుముఖం పట్టాయి. పీఎల్ఓఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్ నివేదికను ఉదహరిస్తూ.. 640 జిల్లాల్లో ప్రసవానంతర మరణాల నిష్పత్తి లక్ష జననాల్లో 70 కంటే తక్కువగా ఉంది. 114 జిల్లాల్లో ఈ నిష్పత్తి 210 కంటే ఎక్కువగా ఉంది. వికలాంగులు, శరణార్థులు, జాతి మైనారిటీలు, క్వీర్ కమ్యూనిటీలు, హెచ్ఐవీతో బాధితులతో పాటు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు, బాలికలు అత్యధిక లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్య ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని వేదిక పేర్కొంది.

చదువుకునే, పని ప్రదేశాల్లో కుల వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు చట్టపరమైన రక్షణ కల్పించాలని భారతదేశంలోని దళిత ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నట్లుగా నివేదిక పేర్కొంది. కొన్ని కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోతాయని.. తమ కుటుంబాలను పోషించలేరని.. వారి పిల్లలను పేదరికం నుంచి బయటకు తీసుకురాలేరు. ఇది పేలవమైన లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే చక్రానికి దోహదం చేస్తుంది. దాదాపు సగం మంది దళిత మహిళలకు ప్రసవానంతర సంరక్షణ అందడం లేదు. ప్రతిరోజూ 800 మందికిపైగా మహిళలు ప్రసవ సమయంలో మరణిస్తున్నారని నివేదిక తెలిపింది. నాలుగో వంతు మంది మహిళలు తమ భాగస్వామితో శృంగారాన్ని నిరాకరించలేకపోతున్నారు. ప్రతి పది మంది మహిళల్లో ఒకరు సొంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నట్లుగా నివేదిక పేర్కొంది.

### కాగజ్‌నగర్ మండలంలో

## పెద్దపులి కలకలం..

### భయాందోళనలో స్థానికులు

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల పరిధిలోని అంకుసాపూర్‌తో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఓ పెద్ద పులి కలకలం సృష్టిస్తోంది. మంగళవారం రాత్రి అంకుసాపూర్‌లో పెద్ద పులి సంచరించింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక అడవుల నుంచి గ్రామాల్లోకి పులి వస్తున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు.
పెద్ద పులి సంచారం నేపథ్యంలో కాగజ్‌నగర్ %-% కనర్‌గావ్ %-% వాంకిడి రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు వాహనాల రాకపోకలను నిషేధించినట్లు పేర్కొన్నారు. పులికి ఎవరూ కూడా హానీ కలిగించొద్దని కోరారు. అంకుసాపూర్, నారాపూర్, గొంది గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ జంతువులను గ్రామాల్లోకి రాకుండా, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరారు.

ఎండలు బాగా ముదిరిపోవడంతో.. దాహార్తిని తీర్చుకునేందుకు పులులు, ఇతర జంతువులు కుమ్రం భీం ఇరిగేషన్ ప్రాజెక్టు వద్దకు వస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పరిసరాల్లో పులి పాదముద్రలను గుర్తించామన్నారు. పులి సంచారంతో రైతులు పగటిపూట పొలాల్లోకి వెళ్లేందుకు కూడా భయపడుతున్నారు.

# నా ఫోన్‌ని ట్యాప్ చేశారు

తెలంగాణలో తాను గవర్నర్‌గా పనిచేసే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్‌ని ట్యాప్ చేశారని మాజీ గవర్నర్ తమిళిసై ఆరోపించారు. చెన్నైలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై 2022లో తాను స్పందించినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందన్నారు. తాను చేసిన ట్యాపింగ్ ఫిర్యాదును రాజకీయాలు చేస్తున్నాన్నట్లు భావించి తోసిపుచ్చారని చెప్పారు. గతంలో తాను చెప్పిందే ఇప్పుడు నిజమవుతుందని అన్నారు.

# మండుతున్న ఎండలు..

పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. గురువారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ద్రోణి ప్రభావంతో బుధ, గురు, శుక్రవారాల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం..

భానుడి ప్రతాపానికి ఉక్కిరి బిక్కిరి అవుతున్న హైదరాబాద్ వాసులకు ఉపశమనం కలిగింది. నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ లోని పలుచోట్ల బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. రాత్రి 9 గంటల తరువాత పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. కేపీహెచ్‌బీ, జేఎన్టీయూ, అమీర్ పేట్, మాదాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీ హిల్స్ ప్రాంతాల్లో సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది.

కుత్బుల్లాపూర్ లోని సూరారం, చింతల్, నిజాంపేట్, సుచిత్ర, దుండిగల్, షాపూర్ నగర్ పలు ప్రాంతాలలో ఉరుములు తో కూడిన వర్షం కురుస్తుంది. గత కొన్ని రోజులుగా భానుడి భగభగల నుంచి ఇబ్బంది పడుతున్న నగర వాసులకు వర్షం కురవడంతో ఉపశమనం లభించింది. దీంతో నగరంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## ప్రగతి సింగారంలో సీతారాముల కళ్యాణ మహోత్సవకార్యక్రమంలోపాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు

హనుమకొండ జిల్లా / పరకాల నియోజకవర్గం/ అక్షరం న్యూస్ :శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.వచ్చే బ్రహ్మోత్సవాలు కూడా గ్రామస్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తామని తెలిపాడు.ఈ కళ్యాణ మహోత్సవం ఇంత వైభవంగా నిర్వహించడానికి సహకరించిన కృషిచేసిన గ్రామస్థులకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపాడు.అదేవిధంగా దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## శ్రీరాముని సేవలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
బస్టాండ్ మరియు శ్రీకృష్ణ దేవాలయం సమీపంలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామ కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ, మంచినీటి మరియు తలంబ్రాలు వితరణ జరిగినది. భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్ ను డిపో మేనేజర్ శ్రీ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల తరఫున భక్తులకు మజ్జిగ ,మంచినీటి మరియు తలంబ్రాలు వితరణ చేయడంలో విద్యాసంస్థల మేనేజ్మెంట్ కనబరిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమని కొనియాడారు. అలాగే టెంపుల్ రోడ్ లోని శ్రీకృష్ణదేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు 50 వేల మజ్జిగ ప్యాకెట్లు, 30 వేల మంచినీళ్ల ప్యాకెట్లు అదేవిధంగా లక్ష తలంబ్రాలు ప్యాకెట్లను పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ విధంగా పంపిణీ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అలాగే భక్తులకు వారి దాహత్ని తీర్చుటకు ఉడతా భక్తిగా తాము చేసే ఈ సహాయం ఆ పురుషోత్తముడైన శ్రీ సీతారామచంద్రస్వామి కృపా కటాక్షము వలన మాత్రమే సాధ్యమవుతుందని ఈ శక్తిని ఇచ్చిన భగవంతునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ మరియు పుచ్చకాయ ముక్కలు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
శ్రీరామనవమి సందర్భముగా వివిధ ప్రాంతాల నుంచి వేంచేసిన భక్తులకు ఆల్ పెన్షనర్ అసోసియేషన్ పక్షాన మజ్జిగ మరియు పుచ్చకాయ ముక్కలను పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయం ముందు ముందుగా భద్రాచలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్ .జి. వి. వి. ఎన్. చారి రిబ్బన్ను కత్తిరించి మజ్జిగ మరియు పుచ్చకాయ ముక్కలను భక్తులకు పంపిణీ కి ఏర్పాటు చేసిన శిబిరాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ముందుగా శిబిరంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పటానికి పూలదండలు వేసి కొబ్బరికాయ కొట్టి పంపిణీ కార్యక్రమాన్ని చారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ శిబిరానికి అత్యధిక సంఖ్యలో భక్తులు యాత్రికులు వచ్చినారు.ఈ శిబిర కార్యక్రమానికి బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు స్వచ్ఛందంగా ఉపాధ్యాయునిలు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు వై మంగయ్య, నాయకులు మాదిరెడ్డి రామ్మోహనరావు, శివ ప్రసాద్, మురళీకృష్ణ, రాజబాబు, సుబ్బయ్య చౌదరి, బదరీనాథ్, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, కిషన్ రావు, ఐలయ్య, వి రాంబాబు, అక్కయ్య, చుక్కా రాంబాబు, పురుషోత్తం, లక్ష్మీ లలిత, శిరీష, కళ, తదితరులు పాల్గొన్నారు.

## పోయిన నగదు సెల్ ఫోన్లు, అప్పగింత

### విశ్వహిందూ పరిషత్ సభ్యులకు ప్రశంసలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 17 /అక్షరం న్యూస్ :**
కళ్యాణానికి వచ్చి తిరిగి వెళుతూ, నాలుగు ఫోన్లు ఆధార్ కార్డులు, ఏటీఎం కార్డులు, కొంత బంగారం ఉన్న బ్యాగ్ ని ఒక మహిళ విజయభాస్కర్ థియేటర్ ఏరియాలో మర్చిపోవడం జరిగింది.అట్టి బ్యాగు విశ్వహిందూ పరిషత్ సభ్యులకు దొరకగా.బ్యాగును తెరిచి అందులో ఉన్న కార్డుల ద్వారా , నంబర్ తెలుసుకుని ఫోన్ చేయగా.....సదరు మహిళ , హుటాహుటిన చేరుకొని పోయిందనుకున్న బ్యాగును తిరిగి పొందగలిగింది. బ్యాగు దొరికిన సంతోషంలోమహిళా కన్నీరు పెట్టుకొని, విశ్వహిందూ పరిషత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది.

## దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాత్రికులకు పానకం పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 17 /అక్షరం న్యూస్ :**
దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బివి రాజు వైస్ చైర్మన్ కళ్యాణి ల ఆదేశానుసారం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి ఉత్సవాలకి భద్రాచలం కి విచ్చేసిన యాత్రికులకు పానకం మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేశారు. సుమారు 2000 మంది యాత్రికులకు పానకం మజ్జిగ మంచినీళ్లను అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బివి రాజు వైస్ చైర్మన్ కళ్యాణి ల ఆదేశాలతో అనేక రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దేశ నలుమూల నుండి భద్రాచలం వచ్చే యాత్రికులకు ఏదో ఒక రూపాన సేవ చేయాలను లక్ష్యంతో పానకం మజ్జిగ మంచినీళ్లను రెండు వేల మంది భక్తులకు అందించగలిగామని స్పష్టం చేశారు. తోటి కమిటీ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని ఈ కార్యక్రమంలో సహకరించిన సభ్యులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రేపు జరిగే పట్టాభిషేకం మహోత్సవానికి కూడా యాత్రికులకు సేవలందించేందుకు దిశా ఫౌండేషన్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృత పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భద్రాచలం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సాయి మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం పానకం మజ్జిగ పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో మజ్జిగ,పానకం అన్నదాన కార్యక్రమం చేపట్టామని, కీర్తిశేషులు శ్రీ సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు మాగంటి సూర్యం గారి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులచే యాత్రికులకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేశారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఉపాధ్యక్షులు,మాగంటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారు గుళ్ళ సుబ్రహ్మణ్యం, కోశాధికారి కుంచాల రమేష్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మణికొండలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
మణికొండలో లాంకో హిల్స్ రోడ్డులో కోదండరామస్వామి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, రాములు, రాజనాథ్, శ్రీనివాస్ గౌడ్,అశోక్, జితేందర్ రావు, శ్రీధర్ బాబు, భీమ్ శంకర్,ప్రతాప్, సంతోష్, మహేష్, మనోజ్, శ్రీధర్, శివ, తదితరులు పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 1500 మంది భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

## గవర్నర్ పర్యటనలో లోటుపాటు లేకుండా అధికారులు పనిచేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 17 /అక్షరం న్యూస్ :**
మహా పట్టాభిషేకం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విచేయనున్నందున విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6 గంటలకే కేటాయించిన విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డిఆర్ డిఎ, జడ్పి, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారని, మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. గవర్నర్ టైం టు టైం షెడ్యూల్ ఫాలో కావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జడ్పి సీఈవో ప్రసూన రాణి, డిపిఓ చంద్రమౌళి, ఆర్డిఓలు దామోదర్ రావు, మధు, ఎస్డీసి సుమ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు - సి.ఎస్ శాంతకుమారి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఎప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎస్ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం పట్ల దేవస్థానం కమిషనర్ హనుమంతరావు ను, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను, ఎస్పి రోహిత్ రాజ్ ను అభినందించారు. వేసవి దృష్ట్యా సెక్టార్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ, చలువ పందిళ్లు, కూలర్లు, మంచినీరు, మజ్జిగతో పాటు అత్యవసర వైద్య సేవలకు అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు, అంబులెన్స్ లు, నిరంతరాయ విద్యుత్, పకడ్బందీ పారిశుద్ధ్య కార్యక్రమాలు, సమాచార కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు, వాహనాల పార్కింగ్ దిగ్విజయంగా ఏర్పాటు చేశారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నేతృత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారని, ఇది జిల్లా యంత్రాంగం సమిష్టి కృషికి భక్తుల నుండి లభించిన గౌరవమని అన్నారు. స్వామి వారి వేడుకలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం చేశామని, తద్వారా భద్రాచలం రాలేకపోయిన భక్తులు దేశ, విదేశాల నుండి సీతారాముల కల్యాణ వేడుకలు కనులారా వీక్షించారని సిఎస్ పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదని, దాదాపు నెల రోజుల ముందు నుండే అన్ని శాఖలను సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ చక్కటి కార్యాచరణ ప్రణాళికతో విజయవంతం చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో 18వ తేదీన జరుగుతున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ : శ్రీ రామ నవమి సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో ఏర్పటు చేసిన సీత రాముల వారి కల్యాణ మహోత్సవానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటున్న బీఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి అధ్యక్షులు శ్రీరాములు, రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, ఆలయం నిర్వాహకులు వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న లతా ప్రేమ్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం సందర్భంగా పలు కాలనీలలో కార్పొరేటర్ లతా ప్రేమ్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు ఆమె తెలిపారు.
భక్తజనసంద్రంతో కిటకిటలాడి శ్రీ రామ నామ స్మరణతో మార్మోగింది. కళ్యాణానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాదాన్ని ఆలయ నిర్వాహకులు అందించారు.

## దిగ్విజయంగా గా శ్రీ రామనవమి మహోత్సవ వేడుకలు

**దేవస్థానం కమిషనర్ హనుమంతరావు,**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి రోహిత్ రాజ్ ను అభినందించిన సిఎస్**
**ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు,**
**ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎస్ : శాంతికుమారి**



**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ ఏప్రిల్.17 /అక్షరం న్యూస్**
శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎస్ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం పట్ల దేవస్థానం కమిషనర్ హనుమంతరావు ను, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి రోహిత్ రాజ్ ను అభినందించారు. వేసవి దృష్ట్యా సెక్టార్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ, చలువ పందిళ్లు, కూలర్లు, మంచినీరు, మజ్జిగతో పాటు అత్యవసర వైద్య సేవలకు అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు, అంబులెన్స్ లు, నిరంతరాయ విద్యుత్, పకడ్బందీ పారిశుద్ధ్య కార్యక్రమాలు, సమాచార కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు, వాహనాల పార్కింగ్ దిగ్విజయంగా ఏర్పాటు చేశారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నేతృత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారని, ఇది జిల్లా యంత్రాంగం సమిష్టి కృషికి భక్తుల నుండి లభించిన గౌరవమని అన్నారు. స్వామి వారి వేడుకలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం చేశామని, తద్వారా భద్రాచలం రాలేకపోయిన భక్తులు దేశ, విదేశాల నుండి సీతారాముల కల్యాణ వేడుకలు కనులారా వీక్షించారని సిఎస్ పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదని, దాదాపు నెల రోజుల ముందు నుండే అన్ని శాఖలను సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ చక్కటి కార్యాచరణ ప్రణాళికతో విజయవంతం చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో 18వ తేదీన జరుగుతున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## సీతారాముల వారికి ప్రత్యేక్య పూజలు నిర్వహించిన ఉషారాణి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్ :**
సీతారాముల స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. నార్సింగి హనుమాన్ దేవాలయం లో సీతారాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది. బిక్షపతి ,పద్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు .ఈ పూజలో కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చూడాలని స్వామివారిని వేడుకున్నారు. నార్సింగి గ్రామం తో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అందజేశారు.

## ఈ నేల 20న నీలం మధు నామినేషన్ దాఖలు

**మెదక్ బ్యూరో, ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్):**
ఈనెల 20వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లీల మధు మెదక్ కలెక్టరేట్లో నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్న ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అంతకుముందు మెదక్ రామదాసు చౌరస్తా నుండి మెదక్ రాంపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ ఆఫీస్ వరకు జన సందోహంతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారని వెల్లడించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ,శామీర్ పేటలో నిన్న రాత్రి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే, జగ్గారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,డీసీసీ ప్రెసిడెంట్లు,నియోజకవర్గ ఇన్చార్జిలు, మండల,బ్లాక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో మంత్రివర్యులు కొండా సురేఖ భేటీ..మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారు ఈనెల 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ గారు తెలిపారు. మంగళవారం రాత్రి శామీర్ పేటలో ని ప్రైవేట్ అతిథి గృహంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు,డీసీసీ ప్రెసిడెంట్లతో కలిసి మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ఎలా? ముందుకెళ్లాలి అన్న అంశాలపై చర్చించి నేతలు, పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే పబ్లిక్ ను తరలించడంతోపాటు ఏర్పాట్ల గురించి కూడా పలు సూచనలు చేశారు. అలాగే ప్రచార పర్వానికి సంబంధించిన వ్యూహాలను వివరించారు. నియోజకవర్గస్థాయి కమిటీలతోపాటు మండల కమిటీలు వేసుకొని ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ కు ముందే వీటన్నింటినీ పూర్తిచేయాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ నేతలు నాయకులకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.



## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు..స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..వారు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు.. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రైతు వర్గంతో పాటు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు..ఆ శ్రీరాముడు ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.. త్రేతా యుగంలో రాముడి పరిపాలన వలె ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు..ఆ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు..

## శ్రీరామనవమి ఉత్సవాల్లో అన్నదానం

- **అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు.**
- **డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాంపల్లి (బోజ్జపల్లి) గ్రామ ప్రజలకు హనుమాన్ మాల వేసుకున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):

శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నాంపల్లి (బొజ్జపల్లి) హనుమాన్ ఆలయం వద్ద జరిగిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ. ఏకపత్నివ్రతుడు, ధర్మాన్ని నాలుగు పాదాలు మీద నడిపిన రఘువంశ తిలకుడు శ్రీరాముడని , లోక కళ్యాణం కోసం అవతరించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని, శివ ధనస్సును విరిచి సీతమ్మ వారిని పరిణయమాడి, ఇప్పటికీ కూడా ఏ పెళ్లి వేడుకను చూసినా సీతారాముని కళ్యాణ మహోత్సవం గుర్తు చేసుకుంటామని, అలాగే ప్రతి సంవత్సరం నాంపల్లి హనుమాన్ దేవాలయం వద్ద అంగ రంగా వైభవంగా శ్రీ సీతారాముని కళ్యాణ మహోత్సవం జరపడం సంతోషకరమని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

## పోశెట్టిపల్లిలో హనుమాన్ స్వాముల పూజలు



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని హనుమాన్ స్వాములు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు జుట్టు అంజయ్య, సాగర్ల నరేందర్, గొపు ప్రవీణ్, సుంకం ఆంజనేయులు, సుంక మధు, గోపు వెంకటేష్, చింతపంటి రాజు, సాగర్ల నవనీత్ పటేల్ ఉన్నారు.

## సీతారాంపూర్ ఆంజనేయ స్వామి టెంపుల్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, చైర్మెన్ అశోక్ గౌడ్ పూజలు



మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఏప్రిల్17(అక్షరం న్యూస్):

శ్రీరామనవమి శుభ సందర్భంగా సీతారాంపూర్ గ్రామంలో వెలసిన సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం జల హనుమాన్ వద్ద శ్రీరాముని కళ్యాణం నర్సాపూర్ పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ శ్రీనివాస్ యాదవ్, వంటెద్దు సునీతబాల్ రెడ్డి, సరిత ఆంజనేయులు, భోగ శేఖర్ జగదీశ్వర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు బట్టర్ మిల్క్ మినరల్ వాటర్ పంపిణీ..

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి కి సుదూర ప్రాంతాల నుండి వేములవాడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో 5వేల బటర్ మిల్క్ ప్యాకెట్స్ మరియు 1500 లీటర్ల చల్లని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మహేష్ తెలియజేశారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమానికి కోరిన వెంటనే భక్తులు, దాతలు స్పందించి విరాళాల లోపంలో అందించిన డబ్బుతో భక్తులకు బట్టర్ మిల్క్ మరియు చల్లని మినరల్ వాటర్ అందజేయడం జరిగిందని, సహకారం అందించిన దాతలకు ఈసందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తో పాటు డాక్టర్ రవీందర్, పాత సంతోష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, గొండ ప్రసాద్, లోకోజు సతీష్ కుమార్, పసుల శ్రీనివాస్, మధు కవిత ప్రతాప చందన, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, జవాజి రాజశేఖర్ గౌడ్, తూపుకారి సత్తయ్య, కొప్పుల శేఖర్, గజవాడ నాగరాజు, సిద్ధంశెట్టి వేణు, రాచకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## సీతారామ కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ....!

**మనబిచారిటబుల్‌బిట్రస్ట్ ఆధ్వర్యంలో 3000 భక్తులకు అన్నదాన కార్యక్రమం.**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు శ్రీరామనవమి రాములోరి కళ్యాణం సందర్భంగా మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆఫీస్ ముందు భాగంలో మంటప హనుమాన్ సమీపంలో శ్రీరామ నవమికి వేములవాడకు విచ్చేసిన భక్తులకు పులిహోర అన్న ప్రసాద వితరణ మజ్జిగ అరటిపళ్ళు పంపిణీ చేయడం జరిగినది.ఈ అన్నదాన కార్యక్రమం 11 గంటల నుండి 1 గంట వరకు కొనసాగినది అంటే 2 గంటల సమయంలో దాదాపుగా 3,000 మంది భోజనం చేశారు...ఈ అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్న దాతలందరికీ మన చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఇంకా మమ్ములని ప్రోత్సహిస్తే అన్నార్తులకు, ఆపదలో ఉన్నవారికి, ఇంకా ఎంతో మంది పేద ప్రజలకు సహాయం చేయడానికి ఇంకా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వేములవాడ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ సీతా రాములు కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

- **తూప్రాన్ రాములోరికి ఉదితభక్తి చాటిన దాత...**
- **మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**



మెదక్ బ్యూరో, తూప్రాన్, ఎప్రిల్,17(అక్షరం న్యూస్):

తూప్రాన్ రాములగడ్డ పై వెలసిన శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణం కు ఉడుతా భక్తి ప్రపత్తులతో ఉదారత చాటారు. మామిళ్ళ జ్యోతి కృష్ణ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ గారు మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి గడప దేవేందర్, పల్లకి చావా దాత కొడిపాక నారాయణ కౌన్సిలర్, అన్న ప్రసాదం ఆర్య వైశ్య సంఘం, తూప్రాన్ రాములవారిదేవాలయం కు 25వేల రూపాయలు పర్మినెంట్గా సౌండ్ సిస్టం ను చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దాత చైర్మన్ కు అందజేశారు, బాజేవాసు టెంటు దాత. జమాల్పూర్ నర్సోజ్ ఆర్కెస్ట్రా దాత, ఉప్పల వినోద్ కుమార్ 25వేల రూపాయలు గుడికి దాత, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధు ముదిరాజ్. జిన్నా భగవాన్ రెడ్డి కౌన్సిలర్,రాజు కౌన్సిలర్ రావెల్లి, ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అప్సర్, బెస్త నరసింహులు, నాగరాజ్ గౌడ్, ఉమర్, నారాయణ సెట్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి కోసం పాటుపడతా

- **సివిల్స్ కు ఎంపికయిన ప్రణయ్ కుమార్ కు అభినందనలు**
- **గ్రామస్తులు ఘనంగా సన్మానం**



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరంన్యూస్ ) ఏప్రిల్ 17. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్స్554వ ర్యాంకు సాధించిన మండల కేంద్రానికి చెం దిన కొయ్యడ ప్రభాకర్-లక్ష్మి దంపతుల మూడవ కుమారుడు ప్రణయ్ కుమార్ ను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం పలువురు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ సమాజాభివద్ధి కోసం ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో అంబేద్కర్ చెప్పినట్లు విద్య అనేది చాల గొప్ప ఆయ దమని తెలుసుకొని నేను ఆ మార్గంనే ఎంచుకున్నాను. అందరి ఆశీస్సులతో ఐఎఎస్ కు ఎంపికయ్యాను. అందరు మెచ్చే విదంగా సమాజంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేస్తూ రఘునాదపల్లి బిడ్డగా అందరి మన్ననలు పొందడమే ధ్యేయంగా పని చేస్తాను. అనంతరం గ్రామంలో ప్రణయ్ కుమార్ ను అ భినందిస్తూ డప్పు చప్పులతో గ్రామస్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటీసీ బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్, రాగ కైలాసం కడారి రవి తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం కమనీయం...





కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో రామాలయంలో అత్యంత కమనీయంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం నిర్వహించారు. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవ ంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల తో వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య సీతా రాముల కళ్యాణం అత్యంత వైభవో పేతంగా కమనీయంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామం లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ యువకులు అధ్యక్ష వహించి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాముల వారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న శ్రీనివాసరావు



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్)

సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నతిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆయన వెంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి కళ్యాణం సాక్షిగా

# హిజ్రాల వివాహం..











రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 17 (అక్షరం న్యూస్):

హరిహర క్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ట్రాన్స్‌జెండర్స్ (హిజ్రాలు) వివాహం చేసుకోవడం ఆచారం. శ్రీరామనవమి రోజున వేములవాడకు జోగినీలు, శివపార్వతులు, భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి సంవత్సరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో శ్రీసీతరాముల కళ్యాణ మహోత్సవాన్ని చూసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న హిజ్రాలు, జోగినిలు, శివ పార్వతులు ఎక్కడ ఉన్నాకళ్యాణానికి ఒక్కరోజు ముందుగానే వేములవాడ రాజన్న సన్నిధికి చేరుకున్నారు. రాజన్న సన్నిధిలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం సాక్షిగా హిజ్రాలు కూడా వివాహం చేసుకున్నారు.రాముని కళ్యాణం కోసం తలంబ్రాల ముత్యాలను, పట్టు వస్త్రాలను జోగినిలు ఆనవాయితీగా తీసుకు వస్తుంటామని హైదరాబాద్ కు చెందిన జోగిని పావని లోకల్18 కి తెలిపారు. ప్రతి సంవత్సరం రాజన్న సన్నిధిలో జరిగే సీతారాముల కల్యాణానికి వస్తుంటామని చెబుతున్నారు. ఓవైపు శ్రీసీతారాముల కళ్యాణం జరుగుతుంటే మరోకవైపు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ..రాముడి కళ్యాణంలో శివుడిని వివాహం చేసుకున్నట్టు భావిస్తామని తెలిపారు.ప్రతి యేటా జరిగే శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా చాలా మంది భక్తులు శివుడిని వివాహమాడుతూ.. శివపార్వతులుగా మారిపోతున్న విషయం మనందరికీ తెలిసిందే. బుధవారం ఉదయం 11:59 నిలకు శ్రీసీతరామచంద్రస్వామి వార్లదివ్యకళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు అప్పాల బీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణం సమయంలో ఆ పరమశివుడ్ని నాధునిగా భావించి ఒకరికి ఒకరం మంగళ సూత్రాలు కట్టుకొని తలంబ్రాలు పోసుకుంటామని హిజ్రాలు ట్రాంజెండర్స్ జోగినీలు చెబుతున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించా లని ఆ దేవుళ్లను కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే సీతారాముల కల్యాణానికి తాము విధిగా వస్తుంటామని, ఇక్కడే స్వామి వారి కళ్యాణం జరిగే సమయంలో తాము కూడా కళ్యాణాన్ని చేసుకుంటామని వారు చెబుతున్నారు.శ్రీరామనవమి రోజున కళ్యాణం చేసుకుంటే ఆదర్శ దంపతులు అవుతారు. కళ్యాణం వీక్షించేందుకు ప్రత్యేకంగా ఏల్ఈడీ స్క్రీన్స్ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. దేశంలో భద్రాద్రితో పాటు ఇతర ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణం జరుగుతున్నప్పటికి జోగినిలు, హిజ్రాలు మాత్రం వేములవాడ రాజన్న సన్నిధిలోకి వచ్చి%ా% హరిహర క్షేత్రంలో జరిగే సీతారాముల కల్యాణానికి వస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారనే చెప్పాలి. సీతారాముల కళ్యాణం తరువాత కూడా 4,5 రోజుల పాటు బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాల నైవేద్యాలు మొక్కులు సమర్పిస్తూ.. వేములవాడలో సందడి చేస్తారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం....



మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్:-

కమనీయం.. రమణీయం.. సీతా సమేత రాముని కళ్యాణ మహోత్సవం బుధవారం మండల కేంద్రంతో పాటు పొగుల్లపల్లి, గుండం శివాలయం వివిధ గ్రామాలలో శ్రీ రాముని కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ అంగ రంగ వైభవముగా నిర్వచించారు. గ్రామ పెద్దలు కంగాల సూరయ్య, సిద్దబోయిన సమ్మయ్య, గుమ్మడి సమ్మయ్య, భూపతి తిరుపతి సమక్షంలో వధువు, వరుడు సీతారాముల ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి ఊరేగింపుగా బయలుదేరి ఎదురుకోల్లు నిర్వహించి ఆంజనేయ స్వామి ఆలయం చేరుకొని స్వామి సన్నిధిలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆయా గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో చేరుకొని తిలకించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వచించారు. అనంతరం భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.



# " అందరి బంధువయ్యా ... భద్రాచల రామయ్య "




















- కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా కన్నుల పండుగగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు
- ఉదయం నుంచే భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు
- సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో వెల్లివిరిసిన మత సామరస్యం

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.17 /అక్షరం న్యూస్**

అందరి బంధువయ్యా... భద్రాచల రామయ్య అనే పసందైన కీర్తనలతో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో శ్రీరామనవమి శోభ కనిపించింది. భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. శ్రీరామనవమి పర్వదినం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. అభిజిత్ లగ్నంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెం నియోజవర్గంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలు కన్నుల పండగలా జరిగాయి. శ్రీరామ నవమి సంధర్బంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు కొత్తగూడెం పట్టణ ,పాల్వంచ ,లక్ష్మి దేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలోని రామాటాకీస్ ఏరియా, రుద్రంపూర్, గౌతంపుర్, రామాంజనేయకాలనీ, ఎంజిరోడ్, పంజాబ్ గడ్డ, రామవరం గాంధీకాలనీ, నాగయ్యగడ్డ, సర్వారం, చుంచుపల్లి తదితర బస్తీలు, గ్రామాల్లోపలు ఆలయాలను సందర్శించారు. ఎమ్మెల్యే కునంనేని కి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతంతో ఆలయానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కునంనేని కొన్ని చోట్ల కల్యాణ అనంతరం భక్తులకు పానకం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తన చేతుల మీద అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కునంనేని మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలన్ని కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కులమతాలు, ఆచార వ్యవహారాలు వేరైనా గమ్యం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత దేశంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులు, సంస్థల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా తదితర నాయకులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవ సందర్భంగా పెద్దఎత్తున ముస్లింలు భక్తులకు పానకం ,ప్రసాదం పంపిణీ

సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో వెల్లివిరిసిన మత సామరస్యం ....సీతారాముల కల్యాణం వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పానకం ,మజ్జిగ ,ప్రసాదం పంపిణీ చేశారు. కొత్తగూడెం పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ జయంతి మసూద్ ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ ఎదురుగా పెద్ద ఎత్తున పానకం,



మజ్జిగ ,ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసూద్, సుందర్ లాల్ కోరి, అన్వర్, అబ్దుల్ సలాం, అబ్దుల్ మజీద్, ముజ్జు, కె. నాగనాథ్ , ఎం.డి.అలీ, ఖలీళ్ , యూసఫ్, ఖదీర్, ఎస్.శ్రీకాంత్ , కృష్ణ, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ,ఆళ్ల మురళి ,ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ , బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని తదితరులు పాల్గొన్నారు.













# వెలుబెల్లి పల్లె ప్రకృతి వనం ధ్వంసం...





- వేల మొక్కలను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు...
- అధికారుల నిర్లక్ష్యంతోనే లక్షల ప్రజా ధనం అగ్గిపాలు అని గ్రామస్థుల ఆరోపణ....



మహబూబాబాద్ /పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 17/ అక్షరం న్యూస్:–

ప్రతి గ్రామానికి ఆహ్లాద కరమైన అందమైన వాతావరణం కొరకు పూలతో రక రకాల చెట్లను ఏర్పాటు చేసి చూపరులను ఆకర్శింప చేసే ఆ ప్రకృతి వనాలు అధికారుల నిర్లక్ష్యంతో గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి పెట్టి చెట్లను నరికిన ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వేలుబెల్లి గ్రామంలో లో చోటు చేసుకుంది.పూర్తి వివరాలకై వేలుబెల్లి గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రెచ్చిపోయి గ్రామపంచాయతీకి సంబంధించిన ఎకరం విస్తీర్ణంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని అగ్గి పాలు చేయటంతో 4 లక్షల రూపాయల విలువ చేసే పూల, పండ్ల మొక్కలు నీటి మోటారు పైపులు కాలి బూడిద అయ్యాయి, అదే గ్రామంలో మెగా బృహత్ పల్లె ప్రకృతి వనం దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో రకరకాల మొక్కలతో నిర్మించిన మెగా బృహత్ పల్లె ప్రకృతి వనం పది లక్షల రూపాయల వ్యయంతో నాటిన మొక్కలు అవి నేడు పెద్ద పెద్ద చెట్లుగా ఎదిగిన వాటిని భారీ మొత్తంలో గొడ్డళ్ళతో నరికి నేల మట్టం చేశారు, ఇంత పెద్ద భారీ నష్టం జరిగిన కానీ ఇటు వైపు కన్నెత్తి చూడని పాలనాధికరులు ఇంత వరకు గ్రామ కార్యదర్శి గాని గ్రామ ప్రత్యేక అధికారి గాని కనీసం పరిశీలించటానికి ఇటు వైపురాలేదు అంటే వారికి గ్రామం పైన ఏ స్థాయిలో శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది అంటూ ఇకనైనా సంబంధిత అధికారులు గ్రామానికి విచ్చేసి ఘటన ప్రాంతాలను పరిశీలించి ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అనాధ పిల్లలతో శ్రీ రామనవమి పండుగ సంబరాలు... డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ జిల్లా /బాలసముద్రం /అక్షరం న్యూస్ :ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని ఆనంద నిలయం ఆశ్రమంలో శ్రీ రామనవమి పండుగ జరుపుకోవడం జరిగింది ముందుగా అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఈ రోజు శ్రీ రామనవమి పండుగ అనాద పిల్లల మద్య జరుపుకోవడం జరిగింది పిల్లలకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది, అలాగే పిల్లలకు కావలసిన స్టేషనరీ డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు అందివ్వడం జరిగింది.సంబరాలు నిర్వహించి వారి తో పాటు ఆనందంగా గడిపారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పండుగ అంటే మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని పది మందిని కలుపుకుని, పదిమందికి ఆనందాన్ని పంచడమే నిజమైన పండుగ అన్నారు, సహజంగా పండుగ అనగానే పిల్లల ఎవరైనా తల్లిదండ్రులతో, బందువు లతో జరుపుకుంటారు రకరకాల స్పెషల్ భోజనంతో జరుపుకుంటారు ఆ పండుగ సంతోషం ఎవరు లేని ఈ పిల్లలకు పంచాలనే ఇక్కడ ఈ వేడుక జరిపామని,ఈ పిల్లల ఆనందము చూసాక ఎంతో సంతృప్తి కలిగిందని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు గత కొన్ని సంవత్సరాలు గా ప్రతి పండుగ ఇలాంటి పిల్లల మధ్యనే జరుకుంటామని అది చాలా సంతృప్తినిస్తుందని డాక్టర్ అనితా తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- రామ నామ జపంతో హెూరెత్తిన దేవాలయాలు ..
- కళ్యాణం తిలకించేందుకు పోటెత్తిన భక్తులు..

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్)

వైరా మండలంలోని అన్ని కోదండ రామస్వామి దేవాలయాల్లో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. తెల్లవారుజామున సుప్రభాత సేవ అర్చన లతో స్వస్తిశ్రీ చాంద్రమానిన క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి పుష్యమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమున అర్చక స్వాములు శాస్త్రృత్తకంగా శ్రీ సీతారామ చంద్రునికి శ్రీసీతాదేవితో బుధవారం మధ్యాహ్నం 12 గంటలు ఐదు నిమిషాలకు మండలాల్లోని గొల్లపూడి గ్రామ సమీపంలో పులిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో ఎండోమెంట్ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజల తమ గోవులు ఎద్దులు గొర్రెలను దేవాలయ ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు. వైరా పట్టణంలోని కోదండ రామస్వామి దేవాలయం శాంతినగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం మహాలక్ష్మి వారి దేవాలయంలో సాయి నగర్ లో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరం బ్రాహ్మణపల్లి లోని కోదండ రామ మందిరంలో మునిసిపల్ వార్డులలో కన్నుల పండుగగా అర్చకులు శ్రీమన్ ఆరుట్ల సోదర త్రయం శ్రీమాని కంజర్ల సత్యనారాయణ చార్యులు హరిదాస్యం సుదర్శన చార్యులు మంత్రోచ్ఛారాణాల నడుమ భాజా భజంత్రీల సందడితో రాములోరి కళ్యాణం కమనీయంగా ఘనంగా జరిగింది. ఈ అపురూప దృశ్యాన్ని కనులారా విక్షించేందుకు భక్తులు దేవాలయాల్లో పోటేత్తారు.

శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ భక్తుల శ్రీరామ నామస్మరణతో ఎటు చూసినా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామ జపంతో భక్తజన సందోహం పులకించింది. శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణి దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణ%శీ%నిర్వహించారు. కోదండ రామాలయంలో స్వచ్ఛంద సంస్థలు వైష్ణవి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మంచినీటి సౌకర్యం మజ్జిగ ప్యాకెట్లను అందించారు. భక్తులకు ప్రసాదాలను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి దంపతులు అందించారు. పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం షిరిడి సాయిబాబా మందిరంలో పానకం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

సాయిబాబా మంది రం లో అన్నప్రసాద కార్యక్రమం అయిదోవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ చింతలపూడి వెంకటేశ్వరరావు నంబూరి రామారావు చెరుకూరు శ్రీనివాసరావు ఐలూరి మోహన్ రెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ ప్రారంభించారు. పులిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు తాండ్ర వినయ్ రాయ్ పూజ లు నిర్వహించారు. షిరిడి సాయిబాబా మందిరంలో కోదండ రామస్వామి దేవాలయంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ వుండ్రు శ్యాంబాబు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు మాది నేని లక్ష్మణరావు నాగ రాణి దంపతులు మునిసిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కోప్షన్ సభ్యురాలు నూకల అన్న పూర్ణ రాయపుడి వెంకటేష్ మిట్టపల్లి నాగి మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు తల్లప్ప రెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు లగడపాటి బోస్ చిట్యాల పుల్లయ్య మాదినేని దుర్గ ప్రసాద్ తదితరులు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో వాడవాడలా రాములోరి కళ్యాణం..









## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, తారానగర్, ఆదర్శ నగర్, బాపునగర్, సురభి కాలనీ, ఆర్ జి కే, పాపిరెడ్డి కాలనీ, నల్లగండ్ల హుడా, శ్రీరామ్ నగర్ కాలనీ, ఏ పి హెచ్ బీ కాలనీ మరియు వివిధ కాలన లలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో" కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులకు పాత్రులయ్యారులి

### పచ్చటి పందిళ్లు, ముత్యాల తలంబ్రాలు.

వేదపండితుల మంత్రోచ్ఛారణలు..మేళతాళ ల సందడి..అశేష భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా సాగాయి. శేరిలింగంపల్లి నలుమూలల రాములోరి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. జగధబిరాముడి పెండ్లి వేడుకను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వ ంలో మునిగిపోయారు. జై శ్రీరాం.. జై జై శ్రీరాం నినాదా లు చేస్తూ భక్తిభావం చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ ప్రజలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రామ్ మెహన్ రెడ్డి, గోపాల్ యాదవ్, కొండల్ రెడ్డి, రాగం అభిషేక్ యాదవ్, పవన్, మహేష్, జనార్ధన్ రెడ్డి, యాదగిరి గౌడ్, జనార్దన్ గౌడ్, విజయ ందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజు ముదిరాజ్, మహేష్ చారీ, రవి, కుమార్, కోదండ రాం, వెంకట్ రెడ్డి, శేఖర్, రంజిత్, రవి కిరణ్, సురేందర్, మహేందర్ సింగ్, సత్యనారాయణ, రమేష్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ..రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ**

**పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

ఏప్రిల్ –17అక్షరం ప్రతినిధి

లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ,తుది ఓటరు జాబితా రూపకల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఏప్రిల్ 26 నాటికి తుది ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ మాకు అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంతవరకు ప్రత్యేక ఎంట్రీ ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రాఫీ, ఫోటో గ్రాఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణ పై ప్రతి రోజు నివేదికలను సమర్పించాలని,నామినేషన్, అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం





- కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 17 :** రఘునాథపల్లి శివారులో ఉన్న దేవుని లొద్ది( దొడ్డు గుట్ట ) వద్ద రాములో రి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది

శ్రీరామనవమి సందర్భంగా శ్రీఅయోధ్య రామస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన ధర్మకర్తలు పాశం నిరంజన్, దయాకర్, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులు సంతోష్ శర్మ, పిండిప్రోలు శ్రీనివాసశర్మ వేద మం త్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు పేర్నె ఉప-రవి దంపతులు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలతో పాటు తలంబ్రాలను సమర్పించారు. గ్రామ పంచాయ%శీ%తి ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి న మారు రెండు వేల మంది తరలి వచ్చారు. దొడ్డిగుట్ట దేవునిలొద్ది పరిసరాలు జైశ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ భక్తులు చేసిన నినాదాలతో మారుమోగాయి. భక్తుల కోసం దుబ్బాక కిష్టయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు రమేష్ చల్లని తాగునీటిని ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం సుమారు రెండు వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ. ఎంపిపి మేకల వరలక్ష్మినరేందర్. ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్-వనమాల దంపతులు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గాదె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్. మాజీ ఉప సర్పంచ్ యాద రాములు, పంచాయతీ కార్యదర్శి కవిత, శ్రీమహాదేవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, గ్రామ పెద్దలు చీమలపాటి మల్లాజి, మహమ్మద్ భాష మియా, పోరెడ్డి రాఘవరెడ్డి,దుబ్బాక యాదగిరి, చిరంజీవులు, కూలీలు గౌరీ శంకర్, గందే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## బాలింగ్ గౌతమ్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో... శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి :**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ గ్రామంలో అంగరంగవైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో శేరిలింగంల్లి ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు, ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, మియాపూర్ సీఐ దుర్గ రామలింగేశ్వర తదితరులు పాల్గొన్నారు, ప్రత్యేక పూజలు అనంతరం బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి:** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని మంజీర డైమండ్ హిట్స్, నవోదయ కాలని, నేతాజీ నగర్ కాలనీ లో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను, బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హిట్స్ కాలనీ వాసులు, నవోదయ కాలనీ వాసులు, నేతాజీ నగర్ కాలనీ కాలనీ వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జకర్తాలో అంతర్జాతీయ లేబర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బాబర్ సలీం పాషా




**జ్యోతి నగర్ ఏప్రిల్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఐ ఎల్ ఓ ఇండోనేషియా రాజధాని జకర్తాలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ లేబర్ కాన్ఫరెన్స్ లో ఐఎన్టీయూసీ జాతీయ ముఖ్య ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా పాల్గొన్నారు. దక్షిణ భారతదేశ నుంచి ఐ ఎన్ టి యు సి ప్రతినిధిగా ఆయన ఈ సభలకు హాజరయ్యారు. బుధవారం ఘనంగా ప్రారంభమైన ఈ కార్మిక నాయకుల కాన్ఫరెన్సు ఘనంగా స్వాగతం పలికారు ఇండోనేషియా సాంప్రదాయ పద్ధతిలో కార్మిక నాయకులకు ఘనంగా స్వాగతం లభించింది. రెండు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి జీవన విధానం వేతనాలు ధరలు ఉద్యోగ భద్రత రక్షణ తదితర అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపి నివేదిక తయారు చేస్తారు. అనంతరం జెనీవాలో జరిగే అంతర్జాతీయ కార్మిక సదస్సులో కాన్ఫరెన్స్ చేసిన తీర్మానాలను చర్చించి ప్రభుత్వాలకు నివేదిస్తారు. అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు ఎన్టిపిసి కి చెందిన బాబర్ సలీం పాషా హాజరు కావడం పట్ల ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య బండారి కనకయ్య కందుల స్వామి భూమల చందర్ తదితరులు హర్ష వ్యక్తం చేశారు



## శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపనపల్లి గ్రామం లోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక విలువను తు.చ. తప్పకుండా ఆచరించి, ధర్మాన్ని విలువలను కాపాడేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు సీతారామ చంద్రుడు అని అన్నారు. విలువలు, ఆదర్శవంత కుటుంబ జీవనానికి రాములోరి జీవితం అద్దం పడుతుందన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను, బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామస్థులు, భక్తులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో జై శ్రీరామ్ నినాదాలు



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 17 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలంలోని బుధవారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామాలలో ప్రజలు రామనామంతో మార్మోగింది. ప్రధాన ఆలయాలు నవమిశోభతో అలరారాయి. గల్లీ గల్లీలో స్వామివారి శోభాయాత్ర కనుల పండువగా సాగింది. గ్రామాల్లోని హనుమాన్ టెంపుల్, రామాలయంలో నిర్వహించిన రాములోరి కళ్యాణానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

**వైభవంగా రాములోరి కల్యాణం**

పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ నాగలింగేశ్వర ఆలయం రాగినేడు గ్రామంలో రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. కన్నుల పండువగా సాగిన స్వామివారి కళ్యాణ పర్వాన్ని చూసేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారామ చంద్రమూర్తి స్వామివార్లకు పంచోపనిషత్తు ద్వారా అభిషేకాలు, కల్యాణం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, కాపులపల్లి, కనగర్తి, కాసులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాములోరి కల్యాణం వైభవంగా సాగింది.గ్రామాలలో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ మాలధారణ ధరించిన భక్తులతో రామనామాన్ని స్మరిస్తూ.. ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు.

## శ్రీ సీతారామ దివ్య కళ్యాణ మహోత్సవం...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల శివాజీ నగర్ శ్రీ కోదండ రామాలయం నందు శ్రీ సీతారామ దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు ఉదయం నుంచి భక్తులు యువకులు పిల్లలు ఆలయాన్ని అందంగా మామిడి తోరణాలు పూలతో అలంకరించి స్వామివారికి మంగళ స్నానాలుగావించి పట్టు వస్త్రధారణలతో కళ్యాణ వస్త్రాలు సమర్పించి తిలకాలు దిద్ది అనంతరం ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చి మంటపంలో దివ్యకళ్యాణవేదిక వద్ద లోకకళ్యాణార్థం వేదమంత్రాల నడుమ సీతారామచంద్రస్వామి దివ్య కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు అనంతరం తీర్థ ప్రసాదాలు పానకాలు భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఇంజమూరి సాయిరాం, వెంకట్ జయరాజ్, గురువయ్య, శ్రీనివాస్ రవి బంగారుబాబు నాగయ్య అమరవరపు కార్తీక్ ఒగ్గు మురళి మచ్చ సతీష్ ఇంకా మహిళలు పిల్లలు పాల్గొన్నారు

# ఎన్‌టిపిసిలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం







**జ్యోతి నగర్ ఏప్రిల్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఎన్టిపిసి పరిసర ప్రాంతాల్లోని వివిధ ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. టెంపరరీ టౌన్షిప్ లోని అభయాంజనేయ స్వామి ఆలయం భీమునిపట్నంలోని చిలకలయ్య గుడి మల్కాపూర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండువ గా వేడుకలు జరిగాయి. రామగుండం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్షిప్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు రాంపల్లి వామన శర్మ, రుద్రపట్ల శ్రీకాంత్ శర్మతో, మారుపాక శ్రీకాంత్ శర్మ ల తో పాటు ఆలయ పూజారులు సీత రామచంద్ర ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు సీతారాములకు జరిగిన కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించేందుకు స్థానిక భక్తులకు పచ్చని పందులు వేసి సౌకర్యాలు కల్పించారు ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ జరిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలో కుమార్ త్రిపాఠి జీఎం( ఓ అండ్ ఎం ) తో పాటు జి ఏం లు సంజీవ్ కుమార్ సహా, టి మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ వేముల, కే సి సింగ్ రాయి, అర్పాన్ దాస్ గుప్తా, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్, హెచ్ ఆర్ మేనేజర్ అదేష్ పాండే, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం జె నాయుడు, గుర్తింపు సంఘం నాయకులు వేముల కృష్ణయ్య రాజేశ్వర్. బండారు కనకయ్య తో పాటు కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, శ్రీపతిరావు ఉమేష్ మిట్టల్ లు పాల్గొన్నారు, కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు

# సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు





**- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాములు పవిత్రబంధ మైన సీతారాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని ఆ దివ్య మూర్తులను ప్రార్థించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం శ్రీ సిటీలోనే రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,చెరువు బజార్ లోనే శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి,ట్రంకు రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి గుడి దగ్గర సీతారామ కళ్యాణాన్ని తిలకించి భక్తులతో ఆశీర్వాదాలకు తీసుకొని, టీఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ పక్కన రామాలయంలో పూజలు నిర్వహించి శ్రీ సిటీ రామాలయంలో కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి బస్ డిపో రోడ్ లోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర ఆంజనేయస్వామి గుడిలో సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,శ్రీనివాస నగర్ అయ్యప్ప గుడి స్వామి దగ్గర బేస్త బజార్లో సీతారామ కళ్యాణం లో పాల్గొని భక్తులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరావు, సాదు రమేష్ రెడ్డ, బాలగంగాధర్ తిలక్, మిక్కిలినేని నరేందర్,గరికపాటి వెంకట్రావు, నున్న రత్నా రావు,బండి జగదీష్,కమతం రామకృష్ణ,పాలేపు వెంకట రమణ ,పాలకుర్తి నాగేశ్వరరావు , బాణాల లక్ష్మణ్,మందూరి సైదారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్,మందూరి ప్రసాద్,దొడ్డ నగేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి..







**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**

**- అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు**

ఖమ్మం/వైరా ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్): కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులు, చిన్నారులతో మమేకమై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికపల్లి వారిని ఆప్యాయంగా పలకరించి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కనుల పండుగగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణోత్సవం





**- ముఖ్య అతిథులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి, హనుమంత్ రెడ్డి దంపతులు.**

**- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సరిత దంపతులు.**

**- హాజరైన ఎమ్మెల్సీ కే. దామోదర్ రెడ్డి.**



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17(అక్షరం న్యూస్):** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా లో పలు గ్రామాల్లో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. జిల్లా కేంద్రంలోని ఆలయ ప్రధాన అర్చకులు కందాడ వరదరాజన్ అయ్యంగార్ వేద పండిత అర్చక బృందం వారిచే ఆయా గ్రామాలలో అర్చకులు ఆలయంలో ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. మొదటగా విశ్వక్సేన ఆరాధన,పుణ్యా వాచనం, కన్యాదానం, జీలకర బెల్లం మహోత్సవం, యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, మాంగల్య ధారణ, అక్షితరోపణం, పుష్పోత్సవం, మలామర్పిడి, వరణా వాహిని,తలంబ్రాలు,మహా మంగళ హారతి వేద ఆశీర్వచనం కైంకర్యాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు, హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి హనుమంత్ రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా అన్నప్రసాద లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య ,వివిధ స్వచ్ఛంద సంస్థల వారు పండ్లు,మజ్జిగ, త్రాగునీరు,భక్తులకు ప్రత్యేక శిబిరారంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేద పండిత అర్చక బృందం సభ్యులు కందాడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు, అజయ్ కుమార్,వి.వరుణ్, తిరువెంగళం చార్యులు, మధుకర్,కందాడై వెంకటరమన్ కందాడై వేణుగోపాల్, శ్రీనివాసచారి,రామాలయ నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు,అర్థం రవీందర్,భజన మండలి సభ్యులు,కోలాట సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు హరిబాబు,గణేష్ బృంద సభ్యులు హకీమ్ సుదర్శన్,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,మహిళా సభ్యులు, సత్యసాయి కమిటీ సభ్యులు,పోలీస్ శాఖ,వివిధ ప్రాంతాల భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెల్కపల్లి మండల పరిధిలోని తెల్కపల్లి గౌరెడ్డిపల్లి ఆలేరు రాకొండ వట్టిపల్లి గడ్డంపల్లి తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరుపుకున్నారు.

# గుల్మోర్ పార్క్‌లో రాములోరి కళ్యాణం మహోత్సవం..

**- రాష్ట్ర బీసీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి:** గుల్మోర్ పార్క్ కాలనీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రామచంద్ర యాదవ్ పాల్గొని అంగరంగ వైభవంగా జరిగిన సీతా రాముల వారి కళ్యాణాన్ని అందరు భక్తులతో సహా పాల్గొని కనుల పండుగగా తిలకించడం జరిగింది. గుల్మోహన్ పార్క్ కాలనీవాసులు మహిళా మణులు పిల్లా పాపలు ముఖ్యంగా యువకులు, బాల బాలికలు ఊరేగింపుగా వచ్చి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ముఖ్యమైన విశేషం. బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణములతో,వేద పండితుల వాత్సల్యముతో, కళ్యాణ ప్రాంగణం కిటకిటలాడింది. కాలనీ పెద్దలు గుల్మోహన్ పార్క్ కాలనీ కమిటీ అధ్యక్షులు కాసిం సార్, ప్రధాన కార్యదర్శి ప్రతి ఒక్కరూ పాల్గొనడం. వేయి కనులతో వీక్షించిన తనివి తీరని విధంగా భక్తులందరూ పాల్గొని వీక్షించడం జరిగింది. తరతరాలుగా వస్తున్న హిందువుల సాంప్రదాయం ప్రకారం సీతారాముల కళ్యాణం చేస్తూ బెల్లం పానకం, పప్పు ప్రసాదంగా అందరికీ పంచడం జరిగింది. భక్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రసాదంగా తీపి వంటలు హిందూ భోజనాల ప్రకారం భక్తులందరూ తిరుపతిగా భోజనం చేసి ఆర్గనైజర్లకు మనసు పూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఆకాశమంత పందిరి,భూదేవి సహాయంతో సీతారాముల కళ్యాణం ఉత్సవం అంగరంగ వైభవంగా జరగడం విశేషం. శ్రీరామ కళ్యాణ మహోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ భక్తుల నిర్దేశించి కొన్ని విషయాలు తెలుపడం సంతోషం కలిగించిన విషయం అందరూ మెచ్చుకున్నారు. తరతరాలుగా హిందూ ధర్మాన్ని పాటిస్తూ శ్రీరాముల వారిని సీతా లక్ష్మణ భరత శత్రుఘ్నుల దశరథ కౌసల్యా సుమిత్ర కైకేయి ప్రతి సంవత్సరము మనం జ్ఞప్తికి తెచ్చుకుంటూనే ఉన్నాం. కానీ మానవత్వం విలువలు రోజురోజుకు తగ్గుతున్న ఈ రోజుల్లో శ్రీరాముని లక్షణాలను, లక్ష్మణ భరత శత్రువుల దశరథ మహారాజు లక్షణాలను మాటలతో పాటు వాళ్ళ నైతిక విలువలను కొనియాడమే కాకుండా పాటించాలని కోరడం జరిగింది. మహిళా మణులు కూడా శ్రీరాముల వారి యొక్క నీతి ధర్మం నిజాయితీ తండ్రి మాటను పాటించడం తల్లిదండ్రులను గౌరవించడం మానవత్వ విలువలను పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది. అతి ఉస్సాంతో పాల్గొన్న భక్తుల మధ్య కళ్యాణోత్సవం భోజనాలతో ముగిసింది. ఈ ముఖ్యమైన కార్యక్రమంలో గుల్మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు కాసిం సార్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, బిల్డర్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, కార్యవర్గంతో పాటు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, బీసీ ప్రధాన కార్యదర్శి సత్యం చారి, రఘు నాయక్, ప్రసాద్ యాదవ్, నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కుమార్ నాయక్, రిటైర్ ఎస్సై నరసింహారావు భక్తులెందరో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కటికి కిరణ్ కుమార్



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో శ్రీ సీతారామ దేవస్థానం ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యూత్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతల నారాయణను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది చింతల నారాయణ అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొంది స్వగృహానికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కెవి), పొన్నం కృష్ణయ్య బుధవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సూదా హనుమంతరావు, రమేష్, చింతల నరేష్, దారా ఆనందరావు, తదితరులు ఉన్నారు.

## కనుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు



**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 17(అక్షరం న్యూస్):** కోహెడ మండలం శనిగరం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహ్మ స్వామి దేవాలయం లో సీతరాముల కల్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్ర జయశ్రీ రవీందర్ దంపతులు, బుడుగు పుష్ప లత రవీందర్ దంపతులు మరియు కర్ర శ్రీహరి, బుడుగు నర్సయ్య, బుడుగు రాజిరెడ్డి,కర్ర రాజన్న, కర్ర మనోహర్, కర్ర చిన్న రవి,కర్ర రాంచంద్రం, దర్శనాల తిరుపతి,పదాల సత్యనారాయణ, గమినేని కనుకయ్య,గాండ్ల రాజయ్య, చమంతుల శ్రీధర్, గొల్లపల్లి చిన్న స్వామి, బొమ్మరాజు రాజు, సంపత్, పురోహితులు సంతోష్, వంశీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన తాడిబోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం:** సత్యసాయి సేవా సమితి, గచ్చిబౌలి వారి ఆధ్వర్యంలో ఔటరు రింగు రోడ్డు పైన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికై చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలు మానవసేవే మాధవసేవ – మాధవసేవే మానవసేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అని సత్యసాయి సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామన్న, రామారావు, దయాసాగర్, లక్ష్మినారాయణ, కనుంగో, రాహుల్ సాగర్, దీప్తి, ఉషారాణి, అరుణ, రాంమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల ఆశీసులు ప్రజాలందరిపై ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 అక్షరం ప్రతినిధి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి రామాలయం ఆలయంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు ఏకాంత్ గౌడ్, బాష్పక యాదగిరి, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగెంలో ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు



**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 17/అక్షరం న్యూస్:** భారతీయులందరు పరమ పవిత్రమైన రోజుగా భావించే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని సంగెం మండలం కేంద్రంలోని హనుమాన్ గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. రాముడి తరపున సంగెం మండలం ఎంపిపీ కందగట్ల కళావతి నరహరి దంపతులు, సీతమ్మ తరపున సంగెం యం.పి.టి.సీ మెట్టుపల్లి మల్లయ్య దంపతులు, గంగుల శ్రీనివాస్ దంపతులు కూర్చుని కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మాట్లాడుతూ సీతా రామచంద్రుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఐదు వందల సంవత్సరాల భారతీయుల కళ అయోధ్యలో భవ్య రామ్ మందిరం నిర్మాణం జరుగడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, ఉండీల మల్లి కార్జున్, ఆగపాటి రామకృష్ణ, మునుకుంట్ల మధుకర్ లతో పాటు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, సంగెం మండలం లో ని వివిధ గ్రామాల నుండి దాదాపు ఐదు వందల మంది భక్తులు పాల్గొన్నారు.







# కల్యాణ వైభోగమే..

- ఆలయాల్లో భక్తులతో మమేకమైన నామ నాగేశ్వరరావు..
- శ్రీరామ నవమి వేడుకల్లో నామ ..
- స్థానిక నాయకులతో కలిసి పలు ఆలయాలను సందర్శించిన నామ..
- శ్రీసీతారాముల స్వామి వారి ఆశీస్సులు పొందిన నామ..

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు ఆలయాలనుస్థానిక నేతలతో కలిసి సందర్శించి శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని , ప్రజలతో, భక్తులతో మమేకమై శ్రీ సీతారాముల స్వామి వారి ఆశీస్సులు పొందారు .ఈ సందర్భంగా పలు చోట్ల జరిగిన అన్నదానం కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. తొలుత బురాన్ పురంలోని అభయాంజ నేయ స్వామి ఆలయంలో జరిగిన అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని శ్రీరాముని ఆశీస్సులు అందుకున్నారు .

**ఎన్ఎస్పి క్యాంపు లో..**

ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ఎన్ ఎస్పీ క్యాంప్ లోని రామాలయాన్ని సందర్శించి, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ,పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు , పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు, చిత్తారి సింహాద్రి యాదవ్ ,తాళ్లూరి జీవన్ , నామ సేవా సమితి నుంచి తాళ్ళూరి హరీష్, పాల్వంచ రాజేష్ ,చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరానగర్ లో...**

ఇందిరా నగర్ లోని పర్ణశాలను సందర్శించారు .ఈ సందర్భంగా నవమి వేడుకల్లో పాల్గొని, పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చావా నారాయణ రావు ,సరిపూడి సతీష్, యాకూబ్ పాషా , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీఎన్జీవోస్ రామాలయంలో..**

టీఎన్జీవోస్ కోదండ రామాలయం లో జరిగిన శ్రీ సీతారాముల స్వామి కల్యాణ వేడుకల్లో కూడా నామ పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని నరేంద్ర, నల్లమల రంజిత్ ,కర్నాటి కృష్ణ, చెరుకూరి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు .

**ఇల్లందు క్రాస్ రోడ్డులో..**

ఇల్లందు క్రాస్ రోడ్డులోని జలాంజనేయస్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మోపర్తి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

**గాంధీచౌక్ వేడుకల్లో నామ..**

గాంధీచౌక్ లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో నామ స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులతో కలిసి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి మోహన్ రావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, చిల్లంచర్ల రాధ, కురువెళ్ల జగన్, శ్రీరంగం రాధాకృష్ణ, పుల్లఖండం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటుమల్లేశ్వర స్వామి టెంపుల్ లో...**

కాల్వోడ్డులోని గుంటుమల్లేశ్వర స్వామి ఆలయంలో కన్నులపండువగా జరిగిన శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ వేడుకల్లో కూడా నామ నాగేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొని , పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్త జనంతో కలిసి, పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్న , బోజెడ్ల రామ్మోహన్, చింతపల్లి వెంకటేశ్వర్లు, బోజెడ్ల కిరణ్ కుమార్, కేసగాని రవి, మోరం పూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..







**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గంలోని వైరా కొనిజర్ల ఏనుకూరు మండలాల్లో వాడవాడల శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలోని శ్రీ పులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణానికి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని మండపంలో స్వామివారి కల్యాణాన్ని ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కళ్యాణ మహోత్సవం జాతరను తలపించింది శ్రీరామనవమి సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ గోవులు ఎద్దులు గొర్రెలను దేవాలయ ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సహకారంతో కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాంతోపాటు వైరా కొనిజర్ల ఏనుకూరు మండలాల్లోని వాడవాడలా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పులిగొండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వినోద్ రావు తనయుడు వినయ్ రావు..



**ఖమ్మం/వైరా ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** పులికొండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు తనయుడు వినయ్ రావు. వైరా మండలం గొల్లపూడి గ్రామం పులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు తాండ్ర వినయ్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు కోసూరి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దోసపాటి కళ్యాణ్ రావు, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం





**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 17 (అక్షరం న్యూస్):**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం మహోత్సవం వేద బ్రాహ్మణుల మధ్య రంగ రంగ వైభవంగా ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు ఆలయ ఈవో బి సదయ్య సమర్పించారు అదేవిధంగా స్వామివారి కళ్యాణం చూడడం కోసం ఆలయ చుట్టుపక్కల గ్రామాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు స్వామివారి కళ్యాణాన్ని కనులారా చూశారు .

అనంతరం స్వామివారికి అక్షింతలు వేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా ఓదెల గ్రామానికి చెందిన గోపతి మల్లయ్య అనే రైతు అన్నదాన కార్యక్రమం చేశారు.

అదేవిధంగా ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పొత్కపల్లి ఎస్సై కృష్ణారెడ్డి బందోవస్తు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మరియు ధర్మకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీపీ బుద్ధ రామస్వామి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి ఖమ్మం పార్లమెంట్ నామినేషన్ల స్వీకరణ..

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్):** సాధారణ లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని నేడు నోటిఫికేషన్ రానున్నందున ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణ నేటి నుండి ఈ నెల 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు చేపడతారు. కలెక్టరేట్ కు దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలు దీనిని గమనించాలని, పై తేదీలలో సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు మాత్రమే కలెక్టరేట్ కు దరఖాస్తుదారులు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని, మిగతా సమయాల్లో కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.

# అగ్రహారం ఆలయంలో ఘనంగారాములోరి కల్యాణోత్సవం







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ – 17 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం శ్రీ జోడి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణ ఆవరణలో బుధవారం రోజున శ్రీరామనవమి పురస్కరించుకొని అంగరంగ వైభవంగా శ్రీరాములూరి కళ్యాణం అగ్రహారం ఆలయ అర్చకులచే అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రాములోరి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది. అగ్రహారం ఆలయ ప్రాంగణమంతా శ్రీరాముని సంకీర్తనలతో మారు మ్రోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులకు సౌకర్యార్థం కొరకు అన్ని ఏర్పాట్లు ఆలయ అధికారులు సమకూర్చినారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ వంశీయ ధర్మకర్త గౌరీ శక్తి మహేందర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, మరియు డిఎస్పి నాగేంద్ర చారి, హనుమాన్ మాల ధరించిన భక్తులు రాములోరి కళ్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆర్జేసి కృష్ణ పూజలు

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 17 (అక్షరంన్యూస్): శ్రీరామ నవమి సందర్భంగా స్థానిక చెరువు బజార్ ప్రాంతం లో ని శ్రీ సాంజనేయ స్వామి వారి దేవస్థానం లో వేడుక బుదవారం వైభవం గా జరిగింది.వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కల్యాణ వేడుకల్లో ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పాల్గొని స్వామి వారికి, అమ్మవారికి విశేష రీతిలో పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలపై రామచంద్ర స్వామీ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ,39వ డివిజన్ కార్పొరేటర్ మదూరి ప్రసాద్,ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ మదూరి సైదారావు లతో పాటు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609